కౌసల్యా సుప్రజారామ పూర్వా సంధ్యా ప్రవర్తతే। ఉత్తిష్ఠ నరశార్దూల కర్తవ్యం దైవ మాహ్నికమ్॥

అని విశ్వామిత్రుడు రాముడ్ని మేల్కొల్పటం కాదు. రేడియోనుంచి భక్తిగీతం రావటానికి ఆ రోజు శనివారమూ కాదు.

కాలింగ్ బెల్ నొక్కాడు.

సంధ్య తొలి సంధ్యలా మెత్తగా వచ్చి తలుపు తీసి, కళ్ళెత్తి అలా చూచింది!

'పెళ్ళి' అనే మాటకు ఆమడ దూరంలో వుండే తనకు సంధ్యను చూచిన తక్షణమే పెళ్ళిమీద మనసైంది.

జ్ఞాపకం రాగా పరుగెత్తుకు వచ్చాడు. బయట నుంచే రమ్మని పిలిచాడు "సినిమాకి టైం అయింది సారి సంజూ" అంటూ.

సంధ్య నిదానంగా భర్తనుచేరి పైటతో చెంపలు అద్ది "ఏమి మునిగి పోయిందని అంతతృటితో వచ్చారు. ఈ రోజు వెళ్ళ

# మంచి పెళ్ళాం

## —చిట్టారెడ్డి సూర్యకుమారి

**"సంధ్యను నఖశిఖ పర్యంతం పరిశీలించాడు గోపిని చూచి పన్నెండు సంవత్సరాలైంది ఆతని శరీరంలో మార్పువచ్చినా ఆ కళ్ళల్లో మెరుపు తెలుపు అలాగే వున్నాయి. అని అనుకుంది సంధ్య. వారిద్దరూ చనువుగా మాట్లాడుకోవడం దివాకర్ గమనించాడు. ప్రసాద్ నవ్వాడు"**

మరి!!

కమ్మగా నిద్రపోతున్న భర్త దివాకర్‌ను మురిపెంగా లేపుతూంది సంధ్య.

మేలుకొలుపు పాడుతున్న సంధ్యను రెప్పల సందునుంచి చూశాడు దివాకర్.

తొలి సంధ్యలా చల్లగా కమ్మగా సౌరభాలను వెదజల్లుతూంది.

రెప్పల కదలికను గమనించి ఏయ్‌దొంగా! అన్నట్లు ముందుకు వంగి చూస్తున్న సంధ్యను గబుక్కున పైకి లాక్కుని "అప్పుడే తెల్లారిందా! ఇందాకనే కదా పడుకుంది" అన్నాడు.

సంధ్య కేశాల సౌరభాలలి ఆఘ్రాణిస్తూ అగి సాంబ్రాణి పరిమళాన్ని గురించి ఈ రోజు శుక్రవారం ఆ రోజు అపాయింట్‌మెంట్స్ ఏమిటా అని గుర్తుకు తెచ్చుకోసాగాడు.

సంధ్య మేలుకొలుపు సేవ చేస్తేగాని దివాకర్‌కి మెలుకువ రాదు. వచ్చినా కళ్ళు తెరవటానికి ఇష్టపడడు.

ఆ రోజు అంటే పది సంవత్సరాల క్రితం తన స్నేహితుడు ప్రకాశ్ యింటికి వెళ్ళి

పెళ్ళి జూదం లాంటిది. గెలుపు-వోటమో తెలియదు. అందమైన అమ్మాయిని ఏరికోరి చేసుకోవచ్చు. అందం వెనుక మనస్సు ఎలాటిదో? సంసారం సాగిస్తేగాని అర్థం కాదు,

అమ్మ నాన్న అభిప్రాయ భేదాలతో ఎప్పుడు పిల్లుల్లా పోట్లాడుకునే వాళ్ళు.

నానమ్మ పండినతాతను తెగసాధించేది.

"ఓయబ్బో! అప్పుడు ఎంత మిడిసిపాటు. కన్ను మిన్ను కానరాలేదు' అంటూ. తనను పెట్టిన కష్టాలు తలుచుకుంటూ దెప్పి దెప్పి పొడిచేది. మంచంలో పడివున్న తాతను చూస్తే జాలివేసి ముసలితనం వద్దురాబాబు! అని అనుకునేవాడు.

వెంకట్రావ్ భార్యను సినిమాకి తీసుకెళ్తానన్న రోజు పనిలో మరచిపోయి సమయానికి రాకుంటే ఇంటికి తాళం పెట్టి నేరుగా సినిమాకు వెళ్ళిపోయేది. ఆమె వచ్చేదాక అక్కడక్కడ గడిపి వచ్చేవాడు.

సినిమాకి వెళ్తాం రెడీగా వుండు అని చెప్పి వెళ్ళాడు. సరిగ్గా ఆరుగంటలకి

కుంటే రేపు" అని చెప్పుతూ కాఫీ యిచ్చి సేద తీర్చింది.

మరో రోజు

కాలేజీ మేట్ సరోజ బజారులో కనుపించి "ఏయ్ దివాకర్? చూచి ఎన్నాళ్ళయింది!" అంటూ వెంట వచ్చింది.

సరోజని అంతా "ఆడరౌడీ" అని పిలిచే వాళ్ళు ఎందరో బాయ్‌ఫ్రెండ్స్ కాని సరోజను ఎవ్వరూ ప్రేమించలేదు. ముందు పళ్ళు ఎత్తుగా వుంటాయని ముద్దు పెట్టుకుంటే పళ్ళు అడ్డొస్తాయని అనుమానం. తల వంచుకుని తన దారిన వెళ్ళే సుబ్బారావుని బుద్ధావతారం అంటూ వెంటబడి పెళ్ళి చేసుకునేదాక వదలలేదు సరోజ. అప్పుడు ఎలా వుందో యిప్పుడు అలాగే వుంది. సన్నగా రివటలా వుంది.

"ఏం చేస్తున్నావ్! పిల్లలు ఎందరు? అప్పటి స్నేహితులు యిప్పుడు పెద్దవాళ్ళు-ఆఫీసర్లు అయిపోయారు. ఏకవచనం వుపయోగించాలో బహు వచనం ప్రయోగించాలో తెలియక తికమకగా వుందనుకో-ఈ మధ్యనే కేశవ్ కనిపించాడు.

"కేశవ్ బాగున్నావా! అంటే అతని భార్యా అల్‌సేషన్‌లా గుర్రుమంది.

సరోజ మాటల్లో కూడ మార్పులేదు. ఆమె తత్వమే అంత. కొత్తవాళ్ళు తప్పుగ అర్థం చేసుకునే ప్రమాదం వుంది.

సరోజకు ఆడ-మగ స్నేహితులకు భేదం లేదు, ఫ్రీగా మాట్లాడుతుంది. ఇంటిదగ్గర కూడా ఇలాగే వాగుకుంది, సంధ్య ఏమనుకుంటుందో!

రంగా తన కోలీగ్‌ని ఇంటికి తీసుకుపోతే వాడి భార్య గదిలోనుంచి బయటకి రాలేదు. అవమానంతో వాడి ముఖం కందగడ్డ అయింది.

"పిల్లలు ఎందరు! మన బుద్ధావతారం ఎలా వున్నాడు"

మేమిద్దరం, మాకు యిద్దరు. బస్! నీవు అలాగే వున్నావు కాని మా బుద్ధావతారం కాస్త బొజ్జ పెంచాడు."

"బాంకులో వుద్యోగం! రాకేం చేస్తోంది" అని వోదార్చాడు.

మాటల్లో ఇంటికి చేరుకున్నారు.

"సంజు మై వైఫ్ సరోజ!" అంటూ పరిచయం చేశాడు.

సంధ్య పొడుగాటి జడచూచి ఆ రోజుల్లో దివాకర్ పొడుగు జడల అమ్మాయిల వెంటబడి అల్లరి చేయటం గుర్తుకు వచ్చింది సరోజకు.

"పొడుగు జడ అమ్మాయినే చేసుకున్నావ్! మీ దివాకర్ ఏం చేశాడో తెలుసా విమల జడను కాలి క్రింద పట్టి వుంచాడు. అది లేపబోయి అలాగే వెనక్కి బల్లమీది వాలి



పోయింది. దానికి కోపం వచ్చి డివాకర్ ముక్కు పొడుగ్గా వుంటుందని కొంగముక్కు లేడి వెనక్కి చూపింది. "అహ ! హ" అంటూ సరోజ చెప్పుతుంటే లోలోపల నుదురు కొట్టుకున్నాడు దివాకర్. క్లాస్‌మేట్స్ ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటుంటే నవ్వుతూ తను ఆనందిస్తున్నట్లు సంభాషణలో పాల్గొంటూనే టిఫిన్ చేసింది.

"ఆఁ మరచిపోయా నీకు ప్రేమలేఖ వ్రాసిన గిరిజకి నల్గురు పిల్లలు...." అంటూ దివాకర్ చేసిన అల్లరి చిల్లరి పనులన్నీ చెప్పి నవ్వించి నవ్వి వెళ్ళింది.

సరోజ వెళ్ళేటప్పుడు బొట్టుతో జాకిటు గుడ్డ యిచ్చింది. పరాయి స్త్రీతో ఫ్రీగా మాట్లాడినందుకు సాధించలేదు. ఆదరంగా మాట్లాడినందుకు దివాకర్‌కి చాలా ఆనందంగా వుంది.

ఆ రాత్రి మంచి భార్యతో సుఖించి తృప్తిగ నిద్రపోయాడు.

దివాకర్ ఆఫీసుకు చేరుకున్నాక ఏదో పని ఉన్నట్లు ఇంటికి ఫోన్ చేయటం అలవాటు. అందుకని సంధ్య ఫోన్ అందుబాటులో వుండేలాగ వంట గదిలోకి తెచ్చింది.

ఫోన్ మోగింది.

కూరలు తరుగుతున్న సంధ్య ఫోన్ ఎత్తి "యస్ ! మిసెస్ దివాకర్" అంది.

"గుడ్ మార్నింగ్ మిసెస్ దివాకర్ !! నవ్వుతో నిండుగా వున్న దివాకర్ మాట తియ్యగా వినిపించింది.

"సినిమా మనిషి వచ్చాడు...."

"ప్రసాద్ గారు ?"

"ఆఁ మనింట్లో షూటింగ్ చేస్తాడట.

"నీ పర్మిషన్ కావాలట నీకేమి అభ్యంతరం లేదు కదా !"

"వుహూ"

"థాంక్స్" నవ్వుతూ ఫోన్ పెట్టేశాడు. అవతల ఫోన్ పెట్టేసినట్లు క్లిక్ అన్నాకే ఇక్కడ సంధ్య ఫోన్ క్రెడిల్‌పై వుంచింది.

సంధ్య చిరునవ్వుతో ఎదురేగి అతిధులను ఆహ్వానిస్తూండగా డైరెక్టర్-రైటర్ అయి గోపీనాధ్ సంధ్యకు యధాలాపంగా నమస్కారం చేయబోయి-

"సంధ్యా ! వ్హాట్ ఏ ప్లెజంట్ సర్ ప్రైజ్" అంటూ సంబరంగా ముందుకు వచ్చాడు. అతనిని వెంటనేగుర్తించిన సంధ్య "గోపీ?" అంది.

"ఈ వయస్సులో ఇలాగే వుంటావనుకున్నాను" అన్నాడు సంధ్యను నఖశిఖపర్యంతం పరిశీలిస్తూ-

గోపీనిచూచి పన్నెండు సంవత్సరాలైంది. అతని శరీరంలో మార్పువచ్చినా ఆ కళ్ళల్లో మెరుపు తెలుపు అలాగే వున్నాయి అని అనుకుంది సంధ్య. వారిద్దరూ చనువుగా మాట్లాడుకోవడం డివాకర్ గమనించాడు.

ప్రొడ్యూసర్ ప్రసాద్ పెద్దగా నవ్వుతూ అన్నాడు.

"మా గోపి మీకు తెలుసన్న మాట ! సంతోషం : మా కథకు నదివొడ్డునవున్న ఇల్లు కావలసివచ్చింది. వెంటనే మీరు గుర్తుకు వచ్చారు. రావడమే తడవుగా వచ్చేశాం. మా గోపి సన్నివేశాలకు ఎక్కడ చిత్రీకరించాలో చూచుకుంటాడు. రేపు మా ఆర్టిస్టులంతా వస్తారు...."

డ్రాయింగ్ రూంలో దివాకర్, ప్రొడ్యూసర్ కూర్చున్నారు. గోపీనాధ్ సంధ్యవెంట వంటగదిలోకి వెళ్ళాడు. వంటగదిలోకి వచ్చిన గోపినిచూసి సంధ్యనవ్వింది. సంధ్య నవ్వు విన్న డివాకర్ నొసలు ముడుచుకున్నవి.

"ఇంత పెద్ద ఇంట్లో మీరిద్దరేనా ?"

"మరో ఇద్దరువున్నారు-అన్నయ్య దగ్గరకు వెళ్ళారు"

సంధ్య కాఫీ కలిపి, కప్పులు ట్రేలో వుంచి తెస్తుంటే గోపినాధ్ ట్రే అందుకున్నాడు.

* * *

సాయంత్రం దివాకర్ ఇంటికి వచ్చాడు. తోటలో సంధ్య-గోపి కబుర్లు చెప్పుకుంటున్నారు. దివాకర్ 'హలో' అని లోపలికివెళ్ళిపోయి మరిరాలేదు. దివాకర్ వచ్చాక అందరూ కలసి టీ తీసుకుందాం అని అనుకున్నారు. బట్టలు మార్చుకుని వస్తాడని, సంధ్య ఎదురు చూచి ఎంతకూరాకుంటే "ఇప్పుడే వస్తాను" అని చెప్పి లోపలికి వచ్చింది.

దివాకర్ బెడ్‌రూంలో పడకపై పడుకుని వున్నాడు.

"ఏమిటీ పడుకున్నారు వంట్లో బాగులేదా!" ఆత్రంగా నుదురు స్పర్శిస్తూ అడిగింది.

"వూ ! తలనొప్పి" కళ్ళు తెరవకుండానే చెప్పి మరో మాట మాట్లాడటానికి అవకాశం ఇవ్వక గోడవైపుకు తిరిగేశాడు.

ఒకటి రెండు నిముషాలు ప్రక్కనకూర్చుని మెల్లిగాలేచి వెళ్ళింది.

డివాకర్ భోజనానికి లేచేలాలేదు. మరి గోపిని రాత్రికి భోజనానికి పిలవాలనుకుంది. మరెలా యిప్పుడు ? గోపి కాఫీత్రాగి వెళ్ళిపోతుంటే, భోజనానికి వుండమని మాట




### ముందు ?


జోనులో వించున్నాడు దొంగ గంగులు.

"నువు దొంగతనానికి వెళ్ళేముందు సాధారణంగా ఏం చేస్తావ్ ?" అడిగారు జడ్జిగారు.

"మా ఇంట్లో దొంగతనం జరక్కుండా చూడమని దణ్ణం పెట్టుకుంటాను...." అన్నాడు గంగులు.

—కె. మహేష్‌కుమార్ (రాజమండ్రి)





డాక్టర్

అరుణకి సీరియస్‌గా వుందని భర్త కరుణాకర్ డాక్టర్‌ను పిలుచుకొచ్చాడు

ఆమె గదిలోకి వెళ్ళిన డాక్టర్ కొద్ది నిమిషాల తరువాత బయటికొచ్చి స్క్రూడ్రయివర్ కావాలన్నాడు.

మరో కొద్ది నిమిషాల తరువాత మళ్ళీ బయటికొచ్చి పట్టకారు కావాలన్నాడు. అదీ ఇచ్చారు.

ఇంకాసేపటికి మళ్ళీ బయటికి వచ్చి దబ్బంనసుత్తి కావాలన్నాడు.

ఇక ఆత్రం ఆపుకోలేకపోయాడు కరుణాకర్. "డాక్టర్! ఏం జరిగింది నా భార్యకి? చెప్పండి?...." అడిగాడు.

"ఏదీ చూడాలిగా... నాబాగ్ తెరుచుకోక ఛస్తున్నాను..." అన్నాడు డాక్టర్.

ఎస్. లక్ష్మి (వైజాగ్)

వరసకైనా అనలేకపోయింది. తర్వాత సంధ్య తలనొప్పికి మాత్ర, కాఫీతెచ్చి దివాకర్ కి యిచ్చింది.

సంధ్య మేలుకొలుపు సేవచేస్తేగానిలేవని దివాకర్, ఆ రోజు తెల్లవారక ముందే లేచి ప్రయాణం కట్టాడు.

సంధ్యను త్వరగా బయలుదేరమని చెప్పాడు.

ఈ రోజు దివాకర్ ప్రవర్తన కొత్తగా వుంది. రోజులా గాఢ కౌగిలిలో బంధించలేదు-చెంపయిస్తేకాదని అధరాలు అందుకోలేదు.

"ప్రయాణం అని నిన్న అనుకోలేదు. మరి....యిప్పుడువాళ్ళంతా షూటింగ్ కు వస్తారు...."

"వాళ్ళకోసం నా పని మానుకోవాలా?" ఇంకా సామాను కారులో వుంచనందుకు పనివాళ్ళమీద కేకలువేస్తూంటే అతని అకారణ కోపానికి కారణం తెలియక తికమకపడింది.

దివాకర్ ఫోనులో మాట్లాడుతున్న సంభాషణ వినివిస్తుపోయినట్లు నిలుచుండిపోయింది.

"మా నాన్నమ్మకి బాగోలేదని తెలిసింది....తాళాలు మేనేజర్ కియిచ్చి వెళ్తాను. షూటింగ్ జరుపుకోండి...! అని ఫోన్ పెట్టేసి అటు తిరిగాడు. కదిలిపోతున్న సంధ్యనుచూచి గతుక్కుమన్నాడు.

పనివాళ్ళుచేయవలసిన పనులు-జాగ్రత్తలు చెప్పి వచ్చికారులో భర్త ప్రక్కన కూర్చుంది. వూరు దాటారు.

"గోపినాధ్ నీకెలా తెలుసు" వున్నట్టుండి అడిగాడు. "మద్రాసులో నాన్నకు ట్రాన్స్‌ఫర్స్ వుంటూండేవి. అందుకని తాతగారింట్లో వుండి చదువుకునేవాళ్ళం. ప్రక్క ఇంట్లో గోపి వాళ్ళు వుండేవాళ్ళు" మామూలుగ చెప్పింది.

"నీలాటి అమ్మాయి ప్రక్కయింట్లో వుంటే ప్రేమించకుండ వున్నాడా?"

పెళ్ళి చేసుకుందాం అని అనుకున్నాం-కాని ఆ సంబంధం నాన్నకు యిష్టంలేక పోయింది.

గోపి నచ్చినా-అతను ఎన్నుకున్నఉద్యోగం నచ్చలేదు-సినిమారంగం నాన్నకు యిష్టంలేదు.

పొద్దుక్రుంకే వేళకు యింటి యజమాని ఇంటికివస్తేనే ఆ ఇల్లాలి ఆనందం, తక్కిన సుఖాలు ఎన్నివున్నా నిజమైన ఆనందం ఆత్మతృప్తి వుండవు అని చెప్పాడు.

నాన్నమాటకాదనే ధైర్యంలేదు. నాన్న చెప్పింది నామంచికే. పైగా ప్రపంచజ్ఞానం-అనుభవం నాన్నకే వున్నాయని తెలుసు. నాన్నతో హైదరాబాదుకు వచ్చేశాను.

తర్వాత....అతన్ని చూడలేదా"

"ఒకసారి చూశాను...."

"నాకు నాన్నమ్మలేదు అని నీకు తెలుసు-నేను అలాచెప్పినందుకు నీవెందుకు నన్ను అడగలేదు?"

"ఈ ప్రయాణం కావాలనే పెట్టానని-నీ ఫ్రెండ్ గోపీతో మాట్లాడకుండ సిల్లీగా ప్రవర్తించాను-నీకు కోపంరాలేదా? ఎందుకు! ఏమిటి! నన్ను అవమానించావు అని నిలదీసి అడగలేము నీకు అభిమానం లేదా?"

సంధ్య తలవంచుకున్నది.

"గోపీతో నేను చనువుగా మాట్లాడం మీకు జలసీగావుందనిపించింది. కాని ఆ విషయంపై మీతో పోట్లాడేటంత ప్రాముఖ్యత నాకేమి కనుపించలేదు. మీరు రమ్మంటే రాకుండ హక్కులకోసం పోట్లాడి అక్కడ ఎలా వుంటాను? మీతో మాట్లాడక ఎలా వుంటాను? రాత్రి కాస్త ముభావంగావుంటే నాకేమీ తోచలేదు.

"మీ దగ్గర వుంటేనే నాకు ఆనందం అని నాకు తెలుసు...."అంటూ దివాకర్ భుజంపై తల వాల్చింది.

కారును ప్రక్కకుతీసి ఆపి రెండు చేతుల్లో సంధ్య ముఖాన్ని బంధించి-

"మంచి పెళ్ళాన్ని బాధపెట్టాను-క్షమించు సంజు-" సంధ్య కళ్ళల్లోకిచూస్తూ అధరాలను అందుకున్నాడు దివాకర్.

సంధ్యకు భర్తను ఎలా సంతోషపెట్టాలో-సంసారాన్ని ఎలా నడుపుకోవాలలో తెలుసు.

సంధ్యతో సంసారం ఇష్టంగా సుఖంగా చేయవచ్చు. ఇలాటి భార్యతో వసంత ఋతువులా జీవితమంతా గడిపేయవచ్చు.

దివాకర్ కి యిప్పుడు వృద్ధాప్యమంటే భయంలేదు-తృప్తిగ నిట్టూర్చి కారునుమెల్లిగా ముందుకు పోనిచ్చాడు. ✱

